క్లుప్తంగా

నేడు కంటి వైద్యశిబిరం

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో పట్టణంలో ఆదివారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.సోమయ్య, ఎస్.అనిల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ కార్డులు కలిగి ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, జర్నలిస్టులు, వారి ఆధారిత కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని హైటెక్ కాలనీలో ఉన్న టీఎస్ యూటీఎఫ్ భవనంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం



సూర్యానాయక్‌తండా సర్పంచ్ స్వాతిని సన్మానిస్తున్న తండావాసులు

అర్వపల్లి : జాతీయ పంచాయతీ పురస్కారాల్లో భాగంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్‌లో మండలస్థాయిలో ప్రథమ, తృతీయ అవార్డులు అందుకున్న సూర్యానాయక్‌తండా సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డిని శనివారం తండాలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులు, గిరిజనులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లునావత్ సైదులు, రమేష్, వీరన్న, భీమ, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు, వార్డు సభ్యులు, గిరిజనులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

సూర్యాపేట : పట్టణంలోని వేదాంత భజన మందిరంలో జరిగిన ఆధ్యాత్మిక క్విజ్ పోటీలో పట్టణానికి చెందిన ప్రతిభా విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు పొందారు. బహుమతులు పొందిన సౌమ్యశ్రీ, శ్రీజ, అలేఖ్య, రాజేశ్వరి, ఈశ్వరి, వైష్ణవి, ఉమ, శృతి, శివ, వేణులను శనివారం పాఠశాల హెచ్‌ఎం గొల్ల శ్రీనివాస్ అభినందించారు.

27న తుంగతుర్తి సంత వేలం

తుంగతుర్తి : తుంగతుర్తిలో ప్రతి సోమవారం నిర్వహించే సంత వేలం పాటను ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి భీమారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తుంగతుర్తిలో నిర్వహించే సంత, తైబజార్ వేలం పాటను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.1లక్ష నగదు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని సూచించారు.


హరితహారం మొక్కలు దగ్ధం



దగ్ధమైన హరితహారం మొక్కలు

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ క్రాస్ రోడ్డు వద్ద 365జాతీయ రహదారి వెంబడి నాటిన మొక్కలు దగ్ధమయ్యాయి. రహదారి వెంబడి ఆకతాయిలు నిప్పు వేయడంతో మంటలు వ్యాపించి మొక్కలకు అంటుకోవడంతో అవి కాలిబూడిదయ్యాయి.

టీఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్‌గా బొడ్డు మల్సూర్



నియామకపత్రం అందిస్తున్న శ్రీరాములు

భానుపురి : టీఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బొడ్డు మల్సూర్, జిల్లా కార్యదర్శిగా వల్దాసు శంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు నియామకపత్రాలు అందించారు. ఇప్పటివరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పనిచేసిన కత్తి ఉపేందర్ సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో ఆయనను సంఘం నుంచి తొలగించినట్లు తెలిపారు. నూతనంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఎన్నికైన బొడ్డు మల్సూర్, జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన వల్దాసు శంకర్‌లు సంఘం బలోపేతానికి కృషి చేసి ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ముందుండాలని కోరారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు జానయ్య, జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు రమేష్, చివ్వెంల మండల అధ్యక్షుడు ఎడవల్లి రాము, నాయకులు సూరారపు నాగయ్య, అశోక్, బోల్లె శ్రీధర్, ముల్కలపల్లి శ్రీను, సూరారపు వెంకన్న, చెరుకు ఎల్లయ్య, ముత్తయ్య, డప్పు మంగయ్య, ములకలపల్లి మధు, బొడ్డు కృష్ణ, అనిల్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా వైకుంఠధామాలు

- విద్యుత్, నీటి సౌకర్యం కల్పనలో అధికారుల నిర్లక్ష్యం
- శ్మశానవాటికల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలం
- అంత్యక్రియలకు సొంత భూములనే ఆశ్రయిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు



దూపహాడ్‌లో నీటి సౌకర్యం లేని వైకుంఠధామం

పెన్‌పహాడ్ : ఆఖరి మజిలీ గౌరవప్రదంగా ఉండాలన్న సర్కారు లక్ష్యం నెరవేరడం లేదు. ఊరూరా నిర్మించిన వైకుంఠధామాలు అధికారుల నిర్లక్ష్యానికి నిరుపయోగంగా మారుతున్నాయి. నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం తదితర వసతులు లేకపోవడంతో శ్మశాన వాటికలు వినియోగంలోకి రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో వైకుంఠధామాలను నిర్మించింది. నిర్మించి ఏడాది గడుస్తున్నా.. ఆయా గ్రామాల్లో వాటిని వినియోగంలోకి తీసుకురాలేదు. ప్రజలకు అవగాహన లేక శ్మశానవాటికలను వినియోగించుకునేందుకు ముందుకు రావడం లేదు. ఇందుకు అధికారుల వ్యవహారశైలే కారణమని తెలుస్తోంది.

పెన్‌పహాడ్ మండల పరిధిలో..

మండల వ్యాప్తంగా మొత్తం 29 గ్రామ పంచాయతీల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క వైకుంఠధామాన్ని రూ. 12.50లక్షలతో నిర్మించారు. కొన్ని గ్రామాల్లో బర్నింగ్ షెడ్, స్నానాల గదులు, ప్రహరీ, మూత్రశాలలు, సీసీరోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యాలు పూర్తయినప్పటికీ.. మరికొన్ని గ్రామాల్లో నిర్మాణదారులకు బిల్లులు రాకపోవడంతో పనులను పెండింగ్‌లో ఉంచారు. మండలంలోని మేగ్యా తండా, చెట్ల ముకుందాపురం, దూపహాడ్ తదితర గ్రామాల్లో శ్మశానవాటికలకు నేటికీ విద్యుత్ కనెక్షన్లు, డోర్లు, నీటి సౌకర్యాలు కల్పించలేదు. దీంతో అవి వినియోగంలోకి రావడం లేదు. మొత్తానికి అవగాహన లేకపోవడం, వైకుంఠధామాల్లో సౌకర్యాలు కొరవడడంతో ప్రజలు అంత్యక్రియలకు సొంత భూములనే ఆశ్రయిస్తున్నారు. భూమిలేని వారి పరిస్థితి దయనీయంగా మారింది.

సౌకర్యాలు కల్పిస్తాం



నిరుపయోగంగా ఉన్న వైకుంఠధామాల్లో వసతులు కల్పించి వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన శ్మశాన వాటికల్లో అంత్యక్రియలు జరుగుతున్నాయి. మిగతా గ్రామాల్లో విద్యుత్, నీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తాం.

\- శ్రీనివాస్, ఎంపీడీఓ

అవగాహన లేక..

లక్షలు వెచ్చించి వైకుంఠధామాలను నిర్మించినా వాటిని వినియోగించుకోవడంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. దీనికి తోడు వాటిని గ్రామానికి దూరంగా నిర్మించడంతో వాటిని వినియోగించుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. వైకుంఠధామాల్లో సరైన మౌలిక వసతులు కల్పించి వినియోగంలోకి తెచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం



నివాళులర్పిస్తున్న యువజన సంఘం సభ్యులు

నాగారం : బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో కుల, మత, జాతి విద్వేషాలపై, నిరుద్యోగంపై పోరాడుదామని భగత్ సింగ్ యూత్ అధ్యక్షుడు బయ్యం వికాస్ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకొని శనివారం రాత్రి డి.కొత్తపల్లిలోని చంద్రారెడ్డినగర్‌లో భగత్‌సింగ్ యువజన సంఘం, ప్రగతిశీల యువజన సంఘంల ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతోజు రవి, బయ్యం లింగయ్య, కలింగారెడ్డి, సత్తయ్య, పరశురాములు, సతీష్, సైదులు, ఉపేందర్, మల్లయ్య, గంగరాజు, సురేష్, బాలరాజు, చింటు, రఘు, సాయి, మహేష్, పవన్, మధు, మహేష్ పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



చెరువులోకి దిగి నిరసన తెలుపుతున్న వికలాంగులు

చివ్వెంల : రాష్ట్రంలో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని గుంపుల గ్రామంలో చెరువులోకి దిగి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ మాట్లాడారు. వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, వికలాంగ బంధు పథకం కింద రూ.15 లక్షలు ఇవ్వాలని, వికలాంగ సంక్షేమశాఖకు ప్రత్యేకాధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొల్లూరి బాబు, మున్న మధు, నాగరాజు, అశోక్, పావని, సరిత తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో అధికంగా పోషకాలు



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ స్పందన

అర్వపల్లి : చిరుధాన్యాల్లో అధికంగా పోషకాలు ఉంటాయని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని శ్రీజ అన్నారు. జాజిరెడ్డిగూడెంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ స్పందన, సూపర్‌వైజర్ అనిత, హెచ్‌ఎం తబిత, కార్యదర్శి నెహ్రూ నాయక్, ఏఎన్‌ఎంలు సైదమ్మ, శకుంతల, అంగన్‌వాడీ టీచర్లు, భాగ్యమ్మ, అంజమ్మ, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పద్మ, నాగమ్మ, సైదమ్మ, ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు, మధుసూదన్, సుగుణ, ఇందిర, సామాజిక కార్యకర్త దడిపల్లి వెంకట్ పాల్గొన్నారు.



తుంగతుర్తి : రావులపల్లిలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ ప్రమీల

తుంగతుర్తి : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. శనివారం రావులపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోషక విలువలు, పోషక పదార్థాలు కలిగి ఆహారపదార్థాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు పోషక ఆహారాలపై పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. అలాగే పోషక విలువలు గల చిరుధాన్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు శారద, సరస్వతి, ఆయాలు విజయ, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని

దురాజ్‌పల్లి : యువత అంతా బీజేపీ వెంటే ఉన్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరిన సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ 2018 ఎన్నికల్లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలుచేయకుండా మోసం చేశారన్నారు. పేపర్ లీకేజీలో ప్రభుత్వ అసమర్థతతో నిరుద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.10 వేలలో రూ. 7500 కేంద్ర ప్రభుత్వానివే అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతోనే గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ (ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాటి కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంద్యాల సైదులు, జిల్లా నాయకులు మాదగోని యాదగిరి, తుక్కని మన్మథ రెడ్డి, ఎండీ అబీద్, చెరుకుపల్లి సంజీవ పాల్గొన్నారు.

త్యాగాల కుటుంబంపై కక్ష సాధింపు



పాదయాత్రలో పాల్గొన్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన నెహ్రూ, గాంధీ కుటుంబ సభ్యులపై బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం గాజులమల్కాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం గ్రామాల్లో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీని బీజేపీ నాయకులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక అనర్హత వేటు వేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఎంతో మంది మంత్రులు వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. బీజేపీ నాయకులు కుట్ర పూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, కుందూరు వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, వల్దాసు దేవేందర్, నామ ప్రవీణ్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, కామళ్ల లింగయ్య, శేఖర్, పందుల వెంకటేశ్వర్లు, గునగంటి యల్లయ్య, అబ్బగాని వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేటటౌన్ : ఈనెల 28న ఎస్వీ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకటేశులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 450 ఉద్యోగ నియామకాలు జరుగుతాయని తెలిపారు. 2021–22లో డిగ్రీ పాసైన అభ్యర్థులు, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బయోడేటా, డిగ్రీ సర్టిఫికెట్స్ జిరాక్స్‌లను తీసుకునిరావాలని సూచించారు. వివరాలకు ఎ.అశోక్ టాస్క్ కోఆర్డినేటర్ 99666 27969 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదుల రమేష్‌చంద్ర తండ్రి ఈదుల నర్సయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, ఎల్మకంటి సోమన్న, యానాల ఇంద్రసేనారెడ్డి, పసుపులేటి వెంకట్‌రెడ్డి, కందుకూరి అంబేద్కర్, వేల్పుల రమేష్, కన్నెబోయిన వెంకటభిక్షం, ఆకుల శ్రీను, సాయికుమార్, వలీ, అక్బర్‌పాష పాల్గొన్నారు.

హమాలీ యూనియన్ నాయకుడికి నివాళి

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ మాజీ అధ్యక్షుడు కందుకూరి సోమయ్య శనివారం మృతి చెందారు. దీంతో అతడి మృతదేహాన్ని బహుజన కార్మిక సంఘాల సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఏనుగుల రామచంద్రు, యాదగిరి, వెంకన్న, దాస్, పరశురాములు, రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎండీ.అబ్బాస్ ఉన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

పెన్‌పహాడ్ : మాచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాలయానికి మాచారం గ్రామానికి చెందిన యగ్గడి వాసు జ్ఞాపకార్థం సతీమణి యగ్గడి సుజాత, కుమారుడు రాజేష్–నేహాలు శనివారం రూ. 2లక్షల విరాళాన్ని దేవాలయ కమిటీ చైర్మన్ బొల్లక బొబ్బయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరం మధు, దుబని రాములు, బొమ్మకంటి లింగయ్య, రమేష్ పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాత

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశాలు



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షం



చివ్వెంల : మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి

పెన్‌పహాడ్ : మండలంలో వచ్చే నెలలో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చినసీతారాంతండా, చెట్లముకుందాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, మామిడి అంజయ్య, కొండమీది గోవిందరావు, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం అమృతారెడ్డి, పాదిల నాగార్జున, మిర్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

చివ్వెంల : పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని మొగ్గయ్యగూడెం, బి.చందుపట్ల, అక్కలదేవిగూడెం, జయరాం గుడి తండా, పిల్లల జెగ్గుతండా, బద్యాతండా, తదితర గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

అర్వపల్లి : అర్వపల్లిలోని దేవాలయం ఎదుట ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. శనివారం మినీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. మండల స్థాయిలో జరిగే సమ్మేళనానికి మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, జెడ్పీచైర్‌పర్సన్ దీపిక, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు సమ్మేళనానికి కుటుంబ సమేతంగా తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ సీహెచ్. విద్యాసాగర్, కడారి నరేష్, ఉపసర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నాగారం : నాగారం మండల కేంద్రంలో ఏప్రిల్ 5న జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని రహదారిబంగ్లాలో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ కూరం మణి వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల నర్సింహారెడ్డి, గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, గుంటకండ్ల ముకుందారెడ్డి, ఎర్ర యాదగిరి, పాదిల రమేష్, కన్నెబోయిన మల్లేష్, వేర్పుల సాలయ్య, వడ్డే పరశురాములు, వేణుగోపాల్‌రెడ్డి, తీగుళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈ నెల 29న మండల కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఏ.రజాక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దాదాపు 3000మందికిపైగా జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల రవీందర్‌రావు, సూరినేని నరసింహారావు, గుడ్ల వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, వడ్డానం మధుసూదన్, రావుల వెంకన్న, అనంతుల వెంకన్న, కొలగని వెంకన్న, లావుడియా వెంకన్న, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల ఏర్పాటు అభినందనీయం



బహుమతులు అందజేస్తున్న కమిటీ సభ్యులు

భానుపురి : విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందించేందుకు శ్రీ వేదాంత భజన మందిరం ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్, కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి శ్రీనివాస్ అన్నారు. శ్రీసీతారామచంద్రస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీవేదాంత భజన మందిరంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు శ్రీరామకృష్ణ విద్యా మందిర్ నిర్వాహకులు నాగవెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఆధ్యాత్మిక క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బెలిదే శ్రీనివాస్ సహకారంతో నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు వెంపటి సురేష్, మందిర అధ్యక్ష, కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వరరావు, నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు, ధరూరి రాఘవాచార్యులు, కమిటీ సభ్యులు వీరవెల్లి రామమూర్తి, వాడకట్టు ఆంజనేయులు, సోమ ధనుంజయ్, సోమ సుమన్, కక్కిరేణి విజయ్ కుమార్, షీలా శంకర్, ఓరుగంటి చంద్రశేఖర్, బచ్చు పురుషోత్తం, భానుపురి శ్రీనివాస భజన మండలి అధ్యక్షుడు నాగవెల్లి దశరథ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

పెన్‌పహాడ్ : రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శనివారం చెట్లముకుందాపురం గ్రామంలో సీడీఎఫ్ నిధుల ద్వారా రూ. 5లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం వల్ల చెట్లముకుందాపురం నుంచి తిమ్మారెడ్డిగూడెం గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, మామిడి అంజయ్య, కొండమీది గోవిందరావు, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, మిర్యాల వెంకటేశ్వర్లు, కట్టెల వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీను, కోటేష్, వెంకన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెట్ట వరిసాగు పద్ధతితో అధిక లాభాలు



అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చివ్వెంల : మెట్ట వరిసాగు పద్ధతితో అధిక లాభాలు పొందవచ్చని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సూర్యాపేట, నల్లగొండ ఏరియా మేనేజర్ రాచకొండ వీరస్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని భీమ్లాతండా గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. మెట్ట వరి పద్ధతి వల్ల బురదలో చేయాల్సిన అన్ని పనులు తప్పుతాయని, నీరు ఎక్కువ పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. 20 రోజుల వరకు అవసరాన్ని బట్టి నీరు పెట్టుకుంటే సరిపోతుందని తెలిపారు. తరువాత మాములుగా నీరు అందించాలని సూచించారు. పంటలకు చీడ, పీడల బెడద ఎక్కువగా ఉండదని తెలిపారు. ఎకరాకు రూ.8 వేల వరకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. కలుపు సమస్యల నివారణకు ప్రత్యేక మందులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రియాంక, కమ్యూనిటీ అధికారులు లింగరాజు, సోము, సర్పంచ్ ధరావతు హముడా తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

తిరుమలగిరి : కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ అన్నారు. శనివారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అదాని కుంభకోణంపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తుందని, అందులో భాగంగానే రాహుల్‌పై అనర్హత వేటు వేశారని అన్నారు. దేశంలోని ప్రజాస్వామ్యవాదులంతా రాహుల్‌గాంధీకి అండగా ఉండాలని కోరారు.

అర్వపల్లి : కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామిక చర్యని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కేసాని రాహుల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాహుల్‌గాంధీ భయపడే వ్యక్తి కాదని.. ఓ శక్తి అని చెప్పారు. ఆయనకు దేశంలో ప్రజల నుంచి ఆదరణ పెరగడాన్ని చూసి ఓర్వలేకనే సభ్యత్వాన్ని రద్దు చేశారని పేర్కొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

చివ్వెంల : మండల కేంద్రంలోని ఎస్టీ మినీగురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

డి.కొత్తపల్లికి మూడు అవార్డులు

నాగారం : జాతీయ పంచాయతీ అవార్డ్స్ -2023లో మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ పంచాయతీ 9 కేటగిరిలకు గాను మూడు (1, 7, 8) కేటగిరిల్లో ఉత్తమ జీపీగా ఎంపికై నట్లు సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డి.కొత్తపల్లి గ్రామ పంచాయతీకి కేటగిరి–1లో పేదరికం లేని మెరుగైన జీవనోపాధి పంచాయతీ అవార్డు, 7లో సామాజికంగా, సురక్షితమైన పంచాయతీ, 8లో మంచి పాలన అందించే పంచాయతీ కేటగిరిల్లో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైనట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్ ఉన్నారు.

జాగ్రత్తలు పాటించాలి



మాట్లాడుతున్న స్రవంతి

నూతనకల్ : మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మానసిక వైద్య నిపుణులు స్రవంతి అన్నారు. మానసిక రుగ్మతులపై శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వయస్సుకు సంబంధించిన అనారోగ్యమే మానసిక అనారోగ్యంగా పేర్కొంటారని ఆమె తెలిపారు. మానసిక వ్యాధి లక్షణాలు, వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి, పీహెచ్ఎన్ తారమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

56 మందికి కళ్లద్దాల పంపిణీ

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకున్న వారికి అర్వపల్లిలోని సబ్‌సెంటర్‌లో శనివారం ప్రత్యేక అద్దాలు పంపిణీ చేశారు. 56 మందికి కళ్లద్దాలు అందజేసినట్లు ఏఎన్ఎం అనంతుల సరస్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, నాగమ్మ, యల్లమ్మ, వైద్యసిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.